ఎమ్మెల్సీ కవితను కలిసిన మధు

ఎమ్మెల్సీ కవితను కలిసిన మంతెన మధు

జగిత్యాల రూరల్, జనవరి13: బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు సోమవారం నిజామాబాద్ తన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధును ఎమ్మెల్సీ కవిత శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మహా సభలను విజయవంతం చేయాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, నాయకులు

కోరుట్ల, జనవరి 13: బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, ఏఐటీయూసీ బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో కోరుట్ల డివిజన్ స్థాయి పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మహా సభల కరపత్రాలను ఆవిష్కరించి, మాట్లాడారు. బీడీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, నెలలో 26రోజుల పని దినాలు కల్పించాలన్నారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న కోరుట్లలో భారీ ప్రదర్శన, 31న రాష్ట్ర మహా సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బీడీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గోవర్ధన్, మౌలానా, ముక్రం, ఖాసీం, అనసూయ, శాంత, గోదావరి, వేణు, లక్ష్మణ్, భిక్షపతి, సదానంద గౌడ్, భానుచందర్, విలాస్ పాల్గొన్నారు.

16న క్యాంపస్ డ్రైవ్

కోరుట్ల, జనవరి 13: పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 16న క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే క్యాంపస్ డ్రైవ్‌లో హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్యాంకుల్లో ఉద్యోగాల కోసం సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ఆకర్షణీయమైన వేతనాలు అందుతాయని, నిరుద్యోగ యువతీయువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు 30ఏళ్లలోపు ఉండి, డిగ్రీలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. సంబంధిత విద్యార్హత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. వివరాల కోసం సెల్ నంబర్ (8106764653) సంప్రదించాలన్నారు.

'ప్రజాపాలన'తో విధ్వంసం

- హామీలపై ప్రశ్నిస్తే కేసులా?
- ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర
- ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్‌కుమార్

ధర్మపురి: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

ధర్మపురి, జనవరి 13: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులు పెట్టడమేంటి.. అని ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నదన్నారు. హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ.. ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి.. ఆరు గ్యారెంటీల హామీపై పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను ప్రశ్నించినందుకు పోలీసులతో బయటకు పంపించి అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సారెస్పీలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ సాగు నీరందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా రైతులకు సాగునీరందించి ఆదుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాజేశ్, నాయకులు స్తంబంకాడి మహేశ్, చిలివేరి నర్సయ్య, సంగి శ్రీనివాస్, దుర్గం రవి, నక్క రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది విధ్వంస పాలన

గొల్లపెల్లి, జనవరి 13: ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంస పాలన సాగిస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలేందర్ మాట్లాడారు. యాదాద్రి జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు ఆరు గ్యారెంటీలపై ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసి, ఫర్నీచర్ ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరు గ్యారెంటీల హామీపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను ప్రశ్నించినందుకు పోలీసులతో బయటకు పంపించి.. అక్రమ కేసులు పెట్టించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సమావేశంలో మాజీ ఎంపీపీ హనుమాండ్లు, నాయకులు అశోక్‌రావు, తిరుపతి, గంగారెడ్డి, మల్లారెడ్డి, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

రాయికల్, జనవరి 13: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని ఆదివారం కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో అగౌరపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కరీంనగర్‌లో సమీక్షా సమావేశం జరిగిన ఘటనలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటాన్ని అగౌరపరిచిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు బర్కం మల్లేశ్‌యాదవ్, ఎలిగేటి అనిల్‌కుమార్, నాయకులు రాజేందర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, సాగర్ రావు, వెంకటేశం ఉన్నారు.

ఠాణాలో ఫిర్యాదు

సారంగాపూర్, జనవరి13: కరీంనగర్‌లో జరిగిన ఘటనలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటాన్ని అగౌరవపర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో మండల బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉద్దేశ పూర్వకంగా మూడు కేసులు పెట్టారని మండిపడ్డారు. ప్రజా పాలన ఎక్కడుందని ప్రశ్నించారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాంచంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్ ఉన్నారు.

గొల్లపెల్లి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రాయికల్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్: బీర్‌పూర్ ఠాణాలో ఫిర్యాదు చేస్తున్న నేతలు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రవి, ఎస్ఐ నరేశ్‌కుమార్

చైన్‌స్నాచింగ్‌కు యత్నించిన నిందితుల అరెస్ట్

మల్యాల, జనవరి 13: రామన్నపేటకు చెందిన వెల్మ సుగుణ మెడలోంచి బంగారు చైన్‌ను తస్కరించేందుకు యత్నించిన నిందితులిద్దరిని పట్టుకుని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు మల్యాల సీఐ నీలం రవి తెలిపారు. మల్యాల సీఐ కార్యాలయంలో ఎస్ఐ నరేశ్‌కుమార్‌తో కలిసి నిందితుల వివరాలు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేటకు చెందిన వెల్మ సుగుణ తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం పని చేస్తున్న క్రమంలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి మెడలోని బంగారు పుస్తెల తాడు తెంపేందుకు యత్నించగా.. ఆమె కేకలు వేయడంతో పారిపోయారు. సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా రాజారాం శివారులోని ఎస్సారెస్పీ కాలువ వద్ద అనుమానాస్పందగా కనిపించిన రాజారాం గ్రామానికి శివరాత్రి రాజేశ్, జగన్‌ను విచారించగా చోరీకి యత్నించింది తామేనని ఒప్పుకొన్నారన్నారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవి తెలిపారు. వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.

సామాజిక బాధ్యతలు మరవద్దు

మాట్లాడుతున్న క్షేత్ర సేవా ప్రముఖ్ శేఖర్‌జీ

జగిత్యాల టౌన్, జనవరి 13: వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా సంస్కారం పొంది జీవితాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు తమవంతు బాధ్యతగా సమాజానికి సేవ చేయాలని ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్‌జీ సూచించారు. జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి పూర్వ విద్యార్థుల సమావేశం వాల్మీకి ఆవాస ఆవరణలో నిర్వహించగా, ఆయన హాజరై మట్లాడారు. 32 ఏండ్ల క్రితం ప్రారంభించిన వాల్మీకి ఆవాసం ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం సందర్భంగా చాలాకాలం తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఆవాసంతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. తమకు పునర్జన్మ ప్రసాదించిన తల్లిలాంటి ఆవాసానికి రుణపడి ఉంటామన్నారు. ఇక్కడ క్షేత్ర సేవా భారతి ఆవాసాల ప్రముఖ్ బూర్గుల రామాచారి, ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగె పురుషోత్తం, మదన్మోహన్‌రావు, ఆవాస కమిటీ సభ్యులు ఉన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్‌ల పంపిణీ

టీషర్ట్‌లను పంపిణీ చేస్తున్న మహేశ్

కొడిమ్యాల, జనవరి 13: మండల కేంద్రంలో క్రికెట్ టీం క్రీడాకారులకు చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ రూ.12వేల విలువైన టీషర్ట్‌లను సోమవారం పంపిణీ చేశారు. యూరేనియం సెంట్రల్ ఎంప్లాయీస్ క్రికెట్ టీం భద్రాచలం వారి ఆహ్వానం మేరకు మూడు రోజులపాటు క్రికెట్ ఆడేందుకు వెళ్తున్న క్రీడాకారులకు టీషర్ట్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇక్కడ క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్, సామ సురేందర్‌రెడ్డి, డేవిడ్ సన్ ఉన్నారు.

విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

మల్లాపూర్, జనవరి 13: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన వెయ్యి గొంతులు- లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాకారులు సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం చిట్టాపూర్‌లో మాదిగ కుల సంఘాల సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగ సామాజిక వర్గ సభ్యులు డప్పులతో తరలిరావాలని తెలిపారు. ఇక్కడ నేతలు ఎర్ర రమేశ్, మోర్తాడ్ రాజశేఖర్, బంగారు దీపక్, ఎర్ర శంకర్, కడకుంట్ల సాయికుమార్, నరేశ్, హన్మంత్, హరీశ్, అభిషేక్, తదితరులు ఉన్నారు.

బాలుడికి తీవ్ర గాయాలు

కోరుట్ల, జనవరి 13: పట్టణంలోని జవహర్ రోడ్డులో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి సోమవారం బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక జవహర్ రోడ్డులోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్న రాజు-లావణ్య దంపతుల కొడుకు ఆర్యన్ (6) సోమవారం ఉదయం దాబాపైకి ఎక్కుతుండగా.. పక్కనే ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు చేయి తగలడంతో షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందించారు.

న్యాయవాదికి సర్టిఫికెట్ అందజేత

న్యాయవాదికి సర్టిఫికెట్ అందజేస్తున్న న్యాయమూర్తులు

జగిత్యాల రూరల్, జనవరి 13: మిడియోషన్‌లో శిక్షణ పొందిన జగిత్యాల జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది నకుమల్ల లక్ష్మీనారాయణకు తెలంగాణ హైకోర్టు జడ్జిలు సర్టిఫికెట్ అందజేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రాష్ట్ర హైకోర్టు మిడియోషన్ అర్బిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని తెలంగాణ జూడిషియల్ అకాడమీలో జరిగిన ఐదు రోజుల శిక్షణలో జిల్లా కోర్టు నుంచి ప్రాతినిధ్యం వహించి మిడియోషన్‌లో శిక్షణ పొందిన లక్ష్మీనారాయణకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఇక్కడ తెలంగాణ జూడిషియల్ అకాడమీ ప్రెసిడెంట్, హైకోర్టు జస్టిస్ పీ సామ్ కొశి, ఆరిబటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షుడు, హైకోర్టు జస్టిస్ కే లక్ష్మణ్, సభ్యుడు జే శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా భోగి సంబురాలు

- ఆకట్టుకున్న రంగవళ్లులు
- పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు

కొడిమ్యాల: భోగి మంటలు కాగుతున్న వాకర్స్ సభ్యులు

కోరుట్ల రూరల్: వెంకటాపూర్‌లో భోగి మంటలు కాగుతున్న గ్రామస్తులు

కొడిమ్యాల/సారంగాపూర్/పెగడపల్లి/కోరుట్ల రూరల్/మేడిపల్లి, జనవరి 13: జిల్లా వ్యాప్తంగా సోమవారం భోగి సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. ఇంటి వాకిళ్లలో వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు, చిన్నారులతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొన్నది. మహిళలు ఉదయం నుంచే వాకిళ్లలో రంగురంగులతో ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. పిండి వంటలు చేసుకొని పండుగ వేడుకలను జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ, పీఎంపీ కట్కం నరహరి సతీమణి సరస్వతి తన ఫామ్ హౌస్ శ్రీ సరస్వతి అగ్రికల్చర్స్ గేటు వద్ద వేసిన అతి పెద్ద ముగ్గు ఆకట్టుకున్నది.

కోనేరులోకి గోదావరి నీళ్లు

ధర్మపురి, జనవరి 13: బ్రహ్మపురిణి (కోనేరు)లోకి సోమవారం గోదావరి నీటిని నింపారు. పట్టణంలో భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఆదేశాల మేరకు గోదావరి నుంచి పైప్ లైన్, మోటర్లు ఏర్పాటు చేసి కోనేరును గోదావరి నీటితో నింపినట్లు చైర్‌పర్సన్ సత్తెమ్మ తెలిపారు. కోనేరుతో పాటు చింతామణి చెరువును కూడా గోదావరి నీటితో నింపనున్నట్లు చెప్పారు. ఇక్కడ వైస్ చైర్మన్ రామన్న, కౌన్సిలర్లు కిరణ్మయి, కార్తీక్, నాయకులు దినేశ్, వేముల రాజేశ్, లక్ష్మణ్, సీహెచ్ రాజేశ్ ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మేడిపల్లి, జనవరి 13: వేములవాడలో సోమవారం ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఇక్కడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు పుల్లూరు దేవయ్య, మహమ్మద్ రహీం, గౌరవాధ్యక్షులు ఎదులాపురం దయాకర్, పుప్పాల రాంరెడ్డి, కోశాధికారి చిరంజీవి, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, పల్లికోండ గణేశ్, బక్కూరి నరేశ్, మహమ్మద్ రఫీ, దోమల ప్రేమ్‌కుమార్, అందె అశోక్, నీలగిరి ప్రవీణ్‌రావు ఉన్నారు.

పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో..

మల్యాల, జనవరి 13: మల్యాల పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొండగట్టు అంజన్న ఆలయ ఆవరణలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ఆవిష్కరించారు. ఇక్కడ సంఘ నాయకులు ముల్క మల్లయ్య, దూస వెంకన్న, వీరబత్తిని ప్రసాద్, దూడం రామాంజనేయులు ఉన్నారు.

న్యాయవాదుల సంఘం..

మెట్‌పల్లి, జనవరి 13: న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆవిష్కరించారు. న్యాయవాదులకు డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, కోశాధికారి రాజేశ్‌శెట్టి ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ ఉదయ్‌కుమార్

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

ధర్మపురి రూరల్, జనవరి13: రాయపట్నంలో ఆదివారం రాత్రి ఇద్దరిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితుడు లెక్కల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాయపట్నం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కోసరి సత్తయ్య, అతడికి వరుసకు అల్లుడైన లెక్కల శ్రీనివాస్ ఆదివారం రాత్రి గ్రామ పంచాయ తీ వద్ద గల ఖాళీ స్థలంలో మద్యం తాగారు. మద్యం తాగుతున్నప్పుడు ఇద్దరికీ చిన్నగా గొడవ జరిగింది. అది మనసులో పెట్టుకున్న శ్రీనివాస్ అదే రాత్రి ఇంటికెళ్లి రెండు కత్తులను తీసుకొని కోసరి సత్తయ్య ఇంటికి వెళ్లి అతడిపై దాడి చేశాడు. సత్తయ్య కొడుకు రాకేశ్ అడ్డుపడగా, అతడిపై కూడా శ్రీనివాస్ కత్తులతో దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడిన తండ్రీకొడుకులను జగిత్యాల దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నారు. రాకేశ్ భార్య దివ్య ఫిర్యాదు మేరకు లెక్కల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొన్నారు. శ్రీనివాస్ ఉపయోగించిన రెండు కత్తులను స్వాదీనం చేసుకొని, అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు..

కొండగట్టు ఆలయ గిరి ప్రదిక్షణ

మల్యాల, జనవరి 13: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని కొండ చుట్టూ గిరి ప్రదిక్షణ కార్యక్రమాన్ని చిలుకూరులోని వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో చేపట్టారు. పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం కొండగట్టు దిగువన గల ఆంజనేయ స్వామి విగ్రహం నుంచి ప్రారంభమైన గిరి ప్రదిక్షణ ఘాట్ రోడ్ మార్గం ద్వారా ఆలయానికి, అక్కడి నుంచి కొండ చుట్టూ గల దారి మీదుగా సుమారు 9కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగి కొండగట్టుకు చేరుకున్నది. సోమవారంతో గిరిప్రదిక్షణ ప్రారంభించి రెండేళ్లు పూర్తవుతుందని చెప్పారు.

కల్యాణం.. కమనీయం

ధర్మపురి: స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా మంగళసూత్రాన్ని చూపిస్తున్న అర్చకులు

మల్యాల: అంజన్న ఆలయంలో నిర్వహిస్తున్న కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం

ధర్మపురి, జనవరి13: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలోని శేషప్ప కళావేదికపై సోమవారం స్వామివారి నిత్యకల్యాణంతో పాటు గోదారంగనాథుల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లను భక్తులు దర్శించుకున్నారు. ఈ కల్యాణోత్సవంలో ఈవో సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ఉపప్రధాన అర్చకులున్నారు.

మల్యాల, జనవరి 13: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో గోదారంగనాథుల కల్యాణోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు.

పట్టణ ప్రకృతి వనం.. మందుబాబులకు అడ్డా

పట్టణ ప్రకృతి వనంలో తాగి వదిలేసిన మద్యం సీసాలు

తెరిచి ఉన్న పట్టణ ప్రకృతి వనం గేటు

మారుతీనగర్, జనవరి 13: ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి వనాలు మందుబాబులకు అడ్డాలుగా మారుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా మెట్‌పల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న పట్టణ ప్రకృతి వనంలో మందుబాబులు యథేచ్ఛగా తాగుతున్నారు. తిన్న, తాగిన సీసాలను అక్కడే పడేసి వెళ్తున్నారు. ఇటీవల కొందరు ప్రకృతి వనంలో మద్యం తాగుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకరావడంతో గేటుకు తాళం వేశారు. అయితే మందుబాబులు ప్రకృతి వనం గేటు తాళం తీసి మరీ యథేచ్ఛగా తాగుతున్నారు. కాగా, ఈ పట్టణ ప్రకృతి వనం డీఎస్పీ కార్యాలయం ఎదుట ఉండడం విశేషం.

బీఆర్ఎస్ శ్రేణుల అరెస్ట్

జగిత్యాల, జనవరి 13 : జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముం దస్తు అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో పలువురు బీఆర్ఎస్ శ్రేణు లు, నాయకులను అదుపులోకి తీసుకు న్నారు. జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత భర్త సురేశ్, ఏఎంసీ మాజీ చైర్పర్సన్ ప్రియాంక భర్త శీలం ప్రవీణ్‌ను అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేయగా, ముందస్తు అరెస్టులు కొనసాగుతున్నాయి. వీరితో పాటు వొల్లెం మల్లేశం, రాజులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా ఇప్పటికే బీఆర్ఎస్ శ్రేణులు పలువురు కరీంనగర్‌కు తరలివెళ్లారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

చిన్నారులకు గాలి పటాల పంపిణీ

గాలి పటాలు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

కోరుట్ల, జనవరి 13: పట్టణంలోని వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చిన్నారులకు గాలి పటాలను పంపిణీ చేశారు. ఇక్కడ క్లబ్ ప్రతినిధులు పడిగెల శ్రీనివాస్, మనోజ్ కుమార్, రాజేంద్రప్రసాద్, సునీల్, సాగర్, కాశీనాథం, కిషన్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

19న సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు

కొత్తపల్లి, జనవరి 13: కరీంనగర్ జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలను ఈనెల 19న హుజూరాబాద్ పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సీహెచ్ అమిత్‌కుమార్, బీ మల్లేశ్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు

సారంగాపూర్, జనవరి13: పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సోమవారం భక్తులు విరాళాలు అందజేశారు. రాయికల్ మండలంలోని అల్లిపూర్‌కు చెందిన కొండపలుకుల నర్సింగరావు, లక్ష్మీరమ ₹లక్ష, కోనాపూర్‌కు చెందిన కోలల మహేందర్-శ్వేత దంపతులు ₹50వేలు, కోల కమలాకర్ దం